# యువ వెలుగు

యువ వెలుగు - ప్రజల వెలుగు | PRGI:- TGTEL/26/A6429 | తెలుగు దిన పత్రిక

www.yuvavelugu.com | Epaper.yuvavelugu.com | yuvavelugu tv

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : పి.మహేష్ గౌడ్ సంపుటి : 1 సంచిక : 18 ఆదివారం, సెప్టెంబర్ 20, 2026 , పేజీలు - 04 వెల: 2/-



యువ వెలుగు

తెలుగు దిన పత్రికలో పని చేయుటకు

రిపోర్టర్లు కావలెను

PRESS

మండలం | నియోజకవర్గం | జిల్లా

వారీగా రిపోర్టర్లు కావలెను

9908 502 602


## అనర్హత తీర్పుపై



**హైదరాబాద్ :** ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు వెలువ రించిన తీర్పును దానం నాగేందర్ సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. శనివారం మధ్యాహ్నం ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ) దాఖలు చేశారు. బీఆర్ఎస్ తరపున గెలిచి, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై శుక్రవారం హైకోర్టు అనర్హత వేటు వేసిన విషయం విదితమే. సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కిందకు వస్తుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్పునిచ్చింది. ఈ అనర్హత 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచే వర్తిస్తుందని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లను తిరస్కరిస్తూ గతంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లుగా పరిగణించాలని, తీర్పు ప్రతులను స్పీకర్ కార్యాలయానికి, ఎన్నికల సంఘానికి పంపాలని ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, ఇదే వ్యవహారంలో బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ అంశంపై తమ వాదనలు వినకుండా ఎలాంటి ఏకపక్ష నిర్ణయం తీసుకోవద్దని వారు అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.

### వరంగల్ కొత్త ఎయిర్‌పోర్టుకు
## పేరు సూచించండి

- ప్రాజెక్టును పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఏఏఐకి భూమి అప్పగింత
- మూడు ప్యాకేజీలుగా పనులు, డిసెంబర్‌లో శంకుస్థాపన చేసేందుకు ప్రణాళిక



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వరంగల్ (మామునూరు) విమానాశ్రయానికి సముచితమైన పేరును సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ ప్రాజెక్టును తమ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లు, కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించిందని, ప్రజలకు అత్యవసరమైన విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఆ భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఏఏఐ) అప్పగించినట్లు తెలిపారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి, పెట్టుబ డులకు ఒక నూతన ముఖద్వారమని ఆయన అభి వర్ణించారు. అభివృద్ధి చెం దుతున్న, అనుసంధానమవుతున్న తెలంగాణకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. మూడు ప్యాకేజీల్లో పనులువిమానాశ్రయ నిర్మాణ పనులను ఏఏఐ మూడు ప్యాకేజీలుగా చేపడుతోంది. మొదటి ప్యాకేజీలో 953 ఎకరాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణం, రెండో ప్యాకేజీలో రన్‌వే, పార్కింగ్, డ్రైనేజీ వ్యవస్థల పనులు ఉంటాయి. మూడో ప్యాకేజీలో భాగంగా రూ. 213.59 కోట్ల అంచనా వ్యయంతో టెర్మినల్ భవనం, ఏటీసీ టవర్, ఫైర్ స్టేషన్, పవర్ సబ్‌స్టేషన్లను నిర్మించనున్నారు. వీటికి సంబంధించిన టెండర్లను నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డిసెంబర్‌లో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

### సెప్టెంబర్ 21, 22 తేదీల్లో చిత్తూరు జిల్లాలో సీఎం
## చంద్రబాబు పర్యటన



**చిత్తూరు జిల్లా, సెప్టెంబర్ 19 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు) సెప్టెంబర్ 21, 22వ తేదీల్లో రెండు రోజుల పాటు చిత్తూరు జిల్లాలో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 21వ తేదీన చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో పలు కార్యక్రమాలకు సీఎం హాజరుకానున్నారు. బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం తుమ్మిసి గ్రామానికి ముఖ్యమంత్రి చేరుకుంటారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వద్ద జలహారతి కార్యక్రమంలో పాల్గొనున్న సీఎం..తుమ్మిసి నుంచి గుండిశెట్టిపల్లి వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ దగ్గరకు సీఎం చంద్రబాబు వెళ్తారు. అనంతరం హెచ్ఎన్ఎస్-ఎస్ కాలువ వద్ద జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే, కుప్పం మున్సిపాలిటీ తంబిగానిపల్లిలో రైతు బజార్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. కుప్పం కొత్తపేటలో బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అలాగే, పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. అభివృద్ధి ప్రాజెక్టులు, కార్యక్రమాల గ్యాలరీని సీఎం సందర్శించనున్నారు. సెప్టెంబర్ 21వ తేదీ రాత్రి కుప్పం రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత కుప్పం రైల్వేస్టేషన్‌లో దాదర్ పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్‌కు సర్వీసును ప్రారంభిస్తారు. ట్రైన్ నంబర్ 11005 దాదర్ -- పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్‌కు ఫ్లాగ్‌ఆఫ్ కార్యక్ర మంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. సెప్టెంబర్ 22వ తేదీన శాంతిపురం మండలంలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ నాలీ ప్రాజెక్టులకు శ్రీకారం చుడతారు. జుజ పౌల్ట్రీ షెడ్లను ప్రారంభించనున్నారు. సెప్టెంబర్ 22వ తేదీ సాయంత్రం చిత్తూరు జిల్లా తుమ్మిసి హెలిప్యాడ్ నుంచి బెంగళూరుకు సీఎం ప్రయాణించనున్నారు. బెంగళూరు నుంచి విమానంలో విజయవాడకు చేరుకుంటారు. ఆరోజు సాయంత్రం 6.20 గంటలకు ఉండవల్లి నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు.

### రైతులకు కరెంట్ లేదు.. నీళ్లు లేవు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై
## కేటీఆర్ విమర్శలు



**వనపర్తి, సెప్టెంబర్ 19:** జిల్లాలోని పెబ్బేరు పట్టణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. వనపర్తి జిల్లా పెబ్బేరులో రైతులతో సమావేశమైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడం, లోఓల్టేజ్, తరచూ విద్యుత్ కోతలతో మోటార్లు కాలిపోతున్నాయని తన దృష్టికి తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. ఆరు గంటలకు మించి విద్యుత్ సరఫరా కావడం లేదని రైతులు చెబుతున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు రెండు సబ్‌స్టేషన్లకు రైతులతో కలిసి వెళ్లామని.. అక్కడ అధికారులు సరైన సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. ప్రకృతి సమృద్ధిగా నీళ్లు ఇచ్చినా రైతులకు సాగునీరు అందడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని కేటీఆర్ పేర్కొన్నారు. చెక్‌డ్యామ్‌లు, చెరువులు నింపడంతో పాటు వరదలు వచ్చినప్పుడు నీటిని మళ్లించి రైతులకు అందించేవారమని చెప్పారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించడం లేదని కేటీఆర్ ఆరోపించారు. పోతిరెడ్డిపాడు, వెలుగొండ ద్వారా ఏపీకి నీళ్లు వెళ్తున్నాయని, జూరాలకు ఎగువ నుంచి నీరు లేదని అధికారులు చెబుతున్నారని అన్నారు. ఏపీకి నీళ్లు వెళుతున్నప్పుడు తెలంగాణకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కల్వకుర్తి పంపులను రోజుకు రెండు.. మూడు సార్లు ఆన్--ఆఫ్ చేయడం కాకుండా ఒకసారి ఆన్ చేస్తే నిరంతరంగా నడపాల్సిన అవసరం ఉందన్నారు.

### బీజేపీ న్యాయ పోరాటం వల్లే దానంపై
## అనర్హత వేటు



**హైదరాబాద్, సెప్టెంబర్ 19:** పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. (శనివారం) మీడియాతో మాట్లా డుతూ. కాంగ్రెస్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి, బీఆర్ఎస్‌లో కేసీఆర్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్స హించారని విమర్శించారు. సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను పార్టీలోకి చేర్చుకుని మంత్రి పదవులు ఇచ్చారని మండి పడ్డారు. దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవి కొనసాగిస్తూనే కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేశారన్నారు. బీజేపీ న్యాయ పోరాటం వల్లే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ భూదందా పార్టీలే అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. 'దోచుకోవాలి, దాచుకోవాలి.. పది తరాలకు సరిపోయేంత సంపాదించుకోవాలి. దోచుకుంటున్న పోటీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయి' అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌పై అనేక అవినీతి ఆరోపణలు చేసినా కూడా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు మాత్రం తీసుకోవడం లేదని మండిపడ్డారు. మ్యాచ్ ఫిక్సింగ్‌తో రెండు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయన్నారు. అనేక హామీలిచ్చి నెరవేర్చకపోగా ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే పరస్పరం దోపిడీ ఆరోపణలు చేసుకుంటున్నాయని విమర్శించారు. దోపిడీ చేసిన వారిని ఫాంహౌస్‌లకే పరిమితం చేశారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఎలా ఇచ్చారో రాహుల్ గాంధీ చెప్పాలని డిమాండ్ చేశారు. దుర్మార్గపు రాజకీయ అవినీతిపరులను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఏ ఎన్నికైనా బీజేపీ సిద్ధంగా ఉంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

### ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ
## కాంగ్రెస్ మార్క్ కరవు

**హైదరాబాద్ :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చినవి కావని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థత వల్ల ఏర్పడిన కాంగ్రెస్ మార్క్ కరవు అని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాలు వినియోగంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, ఈ ఏడాది శ్రీశైలం నుంచి 84 టీఎంసీల నీటిని వినియోగించుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పేర్కొనడం పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. వాస్తవానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటివరకు కేవలం 8 టీఎంసీల నీటిని మాత్రమే మళ్లించారని ఆయన స్పష్టం చేశారు. కల్వకుర్తి పథకంలోని ఐదు మోటార్లలో కేవలం రెండే పని చేస్తుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గత మూడేళ్లలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ 718 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, తెలంగాణ కేవలం 216 టీఎంసీలకే పరిమితమైందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే అత్యంత తక్కువ స్థాయిలో కృష్ణా జలాలను వినియోగించుకోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.



### జన్వాడ ఫాంహౌస్.. నాలాపై కట్టిన
## అక్రమ నిర్మాణమే



**రంగారెడ్డి జిల్లా:** శంకర్‌పల్లి మండలం జన్వాడలోని వివాదాస్పద ఫాంహౌస్‌ను (కేటీఆర్ ఫాంహౌస్ గా ఆరోపణలు) కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యుల బృందం ఈరోజు నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనకు దిగి కాంగ్రెస్ బృందాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ పరిశీలన అనంతరం మాట్లాడిన నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి... జన్వాడ ఫాంహౌస్ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని, మురుగునీటి కాలువ (నాలా) పైనే ఈ అక్రమ నిర్మాణాన్ని చేపట్టారని సంచలన ఆరోపణలు చేశారు.

### కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లో
## పాయికారీ ఒప్పందం



**రాజన్న సిరిసిల్ల జిల్లా:** హిందూ పండుగలను చులకనగా చూస్తే ఊరుకునేది లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. వినాయక నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకోవాలని కోరారు. కాలువల్లో నీళ్లు వదలకపోతే వినాయక విగ్రహాలను రోడ్లపై ఉంచాల్సిన పరిస్థితి వస్తుందని బండి సంజయ్ అన్నారు. పరిస్థితి చేయి దాటకముందే నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేట్ భూముల్లోకి వెళ్లే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు. అధికార కాంగ్రెస్ నేతలకు తాము అధికారంలో ఉన్నామనే విషయం గుర్తున్నట్లుగా లేదని బండి సంజయ్ విమర్శించారు. ప్రభుత్వం వద్ద భూదోపిడీకి సంబంధించిన ఆధారా లు ఉన్నాయని చెబుతున్నప్పుడు చర్యలు తీసుకునే ధైర్యం లేదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ లక్ష కోట్ల విలువైన భూ దోపిడీకి పాల్పడిందని తేల్చేందుకు మూడేళ్లు పట్టిందా? అని నిలదీశారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి తలుచుకుంటే మూడు గంటల్లోనే అన్ని ఆధారాలను బయటపెట్టవచ్చని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దోస్తులని విమర్శించారు. భూదోపిడీ అంశాన్ని అడ్డుపెట్టుకుని ఇరు పార్టీలు టైమ్‌పాస్ రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు.

# 6 నెలల్లో ఖైరతాబాద్‌కు ఉప ఎన్నిక! - దానం నాగేందర్ ముందున్న మార్గమేంటి?



**ఖైరతాబాద్ :**ఖైరతాబాద్ నియోజకవర్గానికి బై ఎలక్షన్ (ఉపఎన్నిక) అనివార్యం కానుంది. శాసనసభ్యుడు దానం నాగేందర్?పై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పుపై తాను సుప్రీంకోర్టును ఆశ్రయించబోనంటూ ఆయన స్వయంగా ప్రకటించారు. దీంతో ఆరు నెలల్లోపు బై ఎలక్షన్ నిర్వహించనున్నారు.నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో హైకోర్టు తీర్పు కారణంగా దానంకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆయన ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కోర్టు తీర్పు అనంతరం దానం నాగేందర్ ఈ పరిస్థితిని చాలా చాకచక్యంగా ఎదుర్కొన్నారు. ఖైరతాబాద్‌కు బై ఎలక్షన్? వస్తే తానే బరిలో ఉంటానంటూ చెప్పారు.ముందస్తు వ్యూహం2023లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్, 2024 మార్చిలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొన్నారు. అనంతరం సికింద్రాబాద్ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. హస్తం పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ శాసనసభ్యులు స్పీకర్‌ను రెండేళ్ల క్రితమే కోరిన విషయం తెలిసిందే.ఎంపీగా పోటీ చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ బీ-ఫారం ఇచ్చినందువల్ల అనర్హత వేటు పడుతుందని దానం నాగేందర్ అనుకున్నారు. కోర్టు అనర్హత వేటు వేసినప్పటికీ అందుకు సిద్ధంగా ఉండాలన్న వ్యూహంతోనే ఆయన గుంభనంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఖైరతాబాద్‌కు ఒకవేళ బై ఎలక్షన్ వస్తే దానం నాగేందర్ పోటీ చేస్తే ఆయన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయడం ఇది పదోసారి అవుతుంది.ఫుల్ జోష్‌లో బీఆర్ఎస్ శ్రేణులు దానంపై అనర్హత వేటు పడటంతో తెలంగాణ భవన్ వద్ద భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేతలు శుక్రవారం సంబురాలు చేసుకున్నారు. తమ పోరాటం ఫలించిందని, ఫిరాయింపులను ప్రోత్సహించిన కాంగ్రెస్ రాజకీయాలకు ఇది చెంపపెట్టు అని ఖైరతాబాద్ బీఆర్ఎస్? ఇన్‌ఛార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య విజయందానం నాగేందర్‌పై అనర్హత వేటు ప్రజాస్వామ్య విజయమని బీజేపీ తెలంగాణ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఓటర్ల ప్రజాస్వామ్యం కోసం చేసిన పోరాటం ఫలించింది అని రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సలేం జరిగిందంటేదానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్‌శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టివేసిన విషయం తెలిందే. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వీరిద్దరూ హైకోర్టును ఆశ్రయించగా, దానంపై హైకోర్టు శుక్రవారం అనర్హత వేటు వేసింది. ఈ మేరకు దానంపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ వెలువరించిన తీర్పులను రద్దు చేస్తూ హైకోర్టు 91 పేజీల తీర్పు వెలువరించింది. స్పీకర్ తీర్పును రద్దు చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి?, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లను అనుమతించింది. 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచి అనర్హత అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది.బీఆర్?ఎస్? సభ్యుడిగా ఉంటూ కాంగ్రెస్ అభ్యర్థిగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసినందున రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటిస్తున్నట్లు పేర్కొంది. దానంపై అనర్హత నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉన్నట్లు పరిగణనలోకి తీసుకోవాలంది. ఈ ఉత్తర్వుల కాపీని స్పీకర్ సెక్రటరీకి, ఎన్నికల సంఘానికి పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

# విద్యార్థుల భద్రతపై అవగాహన పుస్తకాల ఆవిష్కరణ



దేవరుప్పుల:- జనగామ జిల్లా కలెక్టర్ రూపొందించిన "జనగామ పాఠశాలల భద్రత", "నా శరీరం -- నా హక్కు -- నా భద్రత", "నా ఆరోగ్యం -- నా ఆత్మవిశ్వాసం" పుస్తకాలను జెడ్పీహెచ్ఎస్ చిన్నమడూరు పాఠశాలలో సర్పంచ్ మైదం జోగేశ్వర్ తల్లిదండ్రులతో కలిసి ఆవిష్కరించారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, వ్యక్తిగత హక్కులపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన ఈ పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని సర్పంచ్ తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**దేవరుప్పుల, సెప్టెంబర్ 19:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరుప్పుల మండల కేంద్రంలోని విద్యావరణం కేంద్రంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి యు శ్రీనివాసులు అధ్యక్షత వహించగా ఎంపీడీవో మేనక పౌడెల్ ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థుల



ప్రగతి కోసం ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేయడంతో పాటు మండల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా డి. వెంకటేశ్వర్లు, పి. అరుణ, వై. రేఖ, వి. లక్ష్మణరావు, సిహెచ్. నవీన్ కుమార్, సిహెచ్. శ్రీనివాస్, సిహెచ్. రాధిక, వి. మోహన్, ఎం. లక్ష్మణ్‌జీ, కే. శైలజ, వి. శివలింగం, బి. పాండ్యా, సిహెచ్. రమాదేవి, ఎం. పద్మారాణి, కే. భాగ్యలక్ష్మి, జి. అనిత, జి. పద్మాదేవి, పి. వీరారెడ్డి, డి. రామన్న, బి. మనోహర్, బి. పద్మ, ఆర్. స్వప్న, జే. కవితలను అవార్డులతో సత్కరించారు.అదేవిధంగా ఇటీవల జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన నల్ల లలిత, శంకర్, శంకరయ్యలను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మండల ఉపాధ్యాయ సంఘం బాధ్యులు గోలి తిరుపతిరెడ్డి, లకావత్ లాల్యా, సత్తయ్య, లక్ష్మణ్‌జీ, బుర్ర రమేష్, గోవర్ధన్ రెడ్డి, శంకరయ్య, ఎంఆర్సీ సిబ్బంది గోలి రవీందర్ రెడ్డి, మార్గం నరసింహులు, గుగులోతు రాంచందర్, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారు: కిషన్ రెడ్డి



**హైదరాబాద్ :**పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపెట్టు అన్న కిషన్ రెడ్డి గతంలో సబిత, తలసాని రాజీనామా చేయకుండానే కేసీఆర్ వారికి మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపాటు భూదందాలు, అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయని విమర్శఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రికిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాదులో మీడియాతో మాట్లాడిన ఆయన... ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖరరెడ్డి, తెలంగాణలో కేసీఆర్ ప్రజాస్వామ్య సూత్రాలను పక్కనబెట్టి ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారని ఆరోపించారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లకు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండానే మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని, బీజేపీ శ్రేణులు జరిపిన నిరంతర న్యాయపోరాటం వల్లే ఆయనపై అనర్హత వేటు ముప్పు వచ్చిందని స్పష్టం చేశారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ భూదందాలు, అవినీతిలోనే పోటీపడుతున్నాయని... 'దోచుకోవడం-దాచుకోవడం' తప్ప ప్రజాక్షేమం పట్టడం లేదని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనపై అనేక అవినీతి ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పటివరకు వారిపై ఏలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా 'మ్యాచ్ ఫిక్సింగ్' రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇరు పార్టీలు పరస్పరం నాటకాలు ఆడుతున్నాయని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఏ ప్రాతిపదికన ఇచ్చారో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఏ ఎన్నికలకైనా బీజేపీ సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు.



హస్తినాపురం ఈస్ట్. మహాదేవ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..

# 'లక్కీ'గా ఎంపికైనంత మాత్రాన ఇల్లు రాదట! - ఇందిరమ్మ లబ్ధిదారులకు కొత్త టెన్షన్



**హైదరాబాద్:** ఇందిరమ్మ టవర్స్?లో ఫ్లాట్ల కోసం దరఖాస్తు గడువు ఆగస్టు 15తోనే ముగిసింది. నగరవ్యాప్తంగా వీటి కోసం 60 వేల మందికి పైగా అప్లై చేసుకున్నారు. అప్పటి నుంచి అధికారిక పరిశీలనలో తమ పేర్లు ఉంటాయో లేదోనని దరఖాస్తుదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.నగర పరిధిలో సొంత ఇల్లు, భూమి లేదా కారు ఉండకూడదనే నిబంధనపై అధికారులు, ప్రజాప్రతినిధులు చేసిన ప్రకటనలే వారి టెన్షన్?కు కారణం. అయితే ధ్రువీకరణ ప్రక్రియలో కొన్ని లోపాలు వెలువడ్డాయి. వాస్తవానికి దరఖాస్తు చేసుకున్న వారికి భూమి లేకపోయినా రికార్డుల్లో ఉన్నట్లు, ఇతరుల వాహనాలను వీరి పేరిట చూపించడం జరిగింది.లోపాలను సరి చేసుకోవడానికి దరఖాస్తుదారులు మళ్లీ హౌసింగ్ బోర్డు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేయాల్సి వచ్చింది. చివరకు ఆన్‌లైన్? ద్వారా ఫిర్యాదులు సమర్పించేందుకు అవకాశం కల్పించడంతో కొంత ఉపశమనం లభించింది. ధ్రువీకరణలో సుమారు 40 వేల మందిని అనర్హులుగా తేల్చారు. మిగిలిన 20 వేల మంది అభ్యర్థులతోనే డ్రా ప్రక్రియను కొనసాగించారు. ఆగస్టు 27 నుంచి 31 మధ్య జరిగిన ఈ ప్రక్రియలోనూ దాదాపు 10 వేల మందిని ఎంపిక చేశారు. ఇందులో భాగంగా తొలుత ప్రతి నియోజకవర్గానికి 480 మందిని 'సెలెక్ట్?' జాబితాలో చేర్చగా, మరో 120 మందిని 'వెయిటింగ్ లిస్టు'లో ఉంచారు.అధికారుల చొరవ కోసం నిరీక్షణఇలా ఇళ్ల కోసం ఎంపికైన వారి ముఖాల్లోనూ సంతోషం లేకుండా పోయింది. ఎందుకంటే తదుపరి మరోసారి సర్వే నిర్వహిస్తామని అధికారులు ప్రకటించడమే ఇందుకు కారణం. ముఖ్యంగా ఇరుగుపొరుగు వారు అభ్యంతరాలు వ్యక్తం చేసినా లేదా సర్వేలో అభ్యర్థి అనర్హుడిగా తేలినా ఇల్లు దక్కదని చెబుతున్నారు. వీరికి బదులుగా వెయిటింగ్ లిస్టులో ఉన్న వారికి ఇళ్లను కేటాయించడం జరుగుతుందని అధికారులు ప్రకటించడం ఎంపికైన వారిని కలవరపాటుకు గురి చేస్తోంది. ఫలితంగా లాటరీలో సెలెక్ట్ అయిన వారు ఆగస్టు మొదటి వారం నుంచే ఆధార్, ఆదాయం, కుల ధ్రువీకరణ, గ్యాస్ బిల్లులు వంటి పత్రాలను పట్టుకొని ఇప్పటికీ అధికారుల చొరవ కోసం పడిగాపులు కాస్తున్నారు."ఇందిరమ్మ టవర్స్?లో ఫ్లాట్ల కోసం గత నెలలో నిర్వహించిన లాటరీలో మా పేరు వచ్చింది. దీంతో మేము ఎంతో సంతోషించాం. అయితే కేవలం ఎంపికైనంత మాత్రాన ఇల్లు వస్తుందని గ్యారెంటీ లేదని, అధికారులు మా ప్రస్తుత నివాసానికి వచ్చి మరోసారి సర్వే చేస్తారని తర్వాత తెలిసింది. వారం రోజుల క్రితమే అధికారులు మా ఇంటికొచ్చి తనిఖీ చేశారు. కానీ మాకు కచ్చితంగా ఇల్లు వస్తుందో లేదో స్పష్టం చేయలేదు. పైగా మేము అనర్హులమని పొరుగువారు ఫిర్యాదు చేసినా ఇల్లు రాకుండా పోయే ప్రమాదం ఉందట. ఇలాంటి పరిస్థితుల్లో సంతోషంగా ఎలా ఉండగలం?" బాద్ నియోజకవర్గంలో ఇంటింటి సర్వే పూర్తయింది.

## రేవంత్-కేటీఆర్ మైత్రి ఏంటో ప్రజలకు తెలుసు

**హైదరాబాద్, సెప్టెంబర్ 19:** సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. (శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య మైత్రి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. సర్వే నంబర్లతో సహా చెప్పి కేటీఆర్ బాధపడకుండా ఉండేలా డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. కొత్తగా పొలిటికల్ డ్రామాలు చేస్తూ ఎంపీలు, ఎమ్మెల్సీలను పంపి తమాషాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. వాళ్లు వెళ్లేది ఎందుకు హద్దులు కొలవడానికా అని ప్రశ్నించారు. ఏఐసీసీకి ముడుపులు ముట్టక సమస్య సైడ్ ట్రాక్ అవుతోందని అన్నారు. ముందు కేసీఆర్ కుటుంబంపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.కేటీఆర్ సుద్దపూస మాటలు ఆపాలని కేంద్ర మంత్రి అన్నారు.




పొత్తూర్ లాజిస్టిక్ పార్క్ నడుపుతోంది కేటీఆర్ అని.. కొంతమందితో కలిసి హోటళ్లు, రెస్టారెంట్లు నడుపుతున్నారని తెలిపారు. ఖానాపూర్‌లో టికెట్ మార్చడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. ఒకప్పుడు ఆంధ్ర అడ్వాకేట్లు అన్న కేటీఆర్.. ఇప్పుడు వాళ్లతోనే ఎందుకు గడుపుతున్నారని నిలదీశారు. ఈరోజు రోజ్‌గార్ మేళా ద్వారా రెండు వందల మందికిపైగా ఉద్యోగ పట్టాలు ఇచ్చామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలలో నిరుపేద బిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఖైరతాబాద్ ఉపఎన్నిక అనివార్యం అవుతుందన్న కేంద్ర మంత్రి బండి సంజయ్.. ఆ ఎన్నికలో బీజేపీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు.

# జన్వాడ భూములు పరిశీలించిన కాంగ్రెస్ బృందం - అక్రమాలు జరిగాయని హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు



**రంగారెడ్డి జిల్లా:**రంగారెడ్డి జిల్లాలోని జన్వాడ ఫామ్‌హౌస్ భూములను కాంగ్రెస్ బృందం పరిశీలించింది. సీనియర్ నేత కోదండ రెడ్డి నేతృత్వంలోని బృందం ఈ భూముల పరిశీలన కోసం వెళ్లింది. అయితే కేటీఆర్ ఫామ్‌హౌస్ వద్దకు బీఆర్ఎస్ శ్రేణులు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు వారిని పక్కకు తప్పించడంతో కాంగ్రెస్ బృందం భూములు పరిశీలించింది.జన్వాడ వద్ద బుల్కాపూర్ నాలా ఆక్రమణలకు గురైందని, ఈ నాలా వాటర్ హుస్సేన్ సాగర్?లో కలవాల్సి ఉందని, సామాజిక కార్యకర్త డాక్టర్ లుబ్నా శర్వత్ తెలిపారు. బుల్కాపూర్ నాలాపై ఆక్రమణలు జరిగి ఫామ్ హౌస్ నిర్మాణాలు చేపట్టారని వాటిని తొలగించాలని పోరాడుతున్నట్లు ఆమె తెలిపారు. ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మల్లు రవి, ఆది శ్రీనివాస్ పలువురు భూములను పరిశీలించారు."అక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలనే ఇక్కడి వచ్చాం. ఫామ్‌హౌస్‌ను నాలాపై కట్టారు. ఫామ్‌హౌస్ నిర్మాణానికి అనుమతులు లేవు. ఫామ్‌హౌస్ ఎవరి పేరుపై ఉందో స్పష్టత లేదు. ఫామ్‌హౌస్ భూ లెక్కలు తేలుస్తాం" - మల్లు రవి, ఎంపీజన్వాడ ఫామ్‌హౌస్ భవన నిర్మాణానికి అనుమతి లేదుజన్వాడ భూములపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసిన ఎంపీ జన్వాడలో అక్రమ ఫాంహౌస్‌లు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. ఇక్కడ భవన నిర్మాణానికి అనుమతి లేదని మున్సిపల్ కమిషనర్?కు ఫోన్‌లో చెప్పారు. గతంలో అడిగితే సర్పంచ్ అనుమతితో నిర్మించుకున్నట్లు యజమాని చెప్పారని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ప్రదీప్‌రెడ్డి కేటీఆర్‌కు బినామీ అని ఎంపీ చామల పేర్కొన్నారు.ఫామ్‌హౌస్ వద్దకు వస్తే ప్రదీప్‌రెడ్డి కేసులు పెడతామన్నారుని, ఇన్ని ఎకరాల్లో ఫామ్‌హౌస్ ఎలా కట్టుకున్నారని చామల కిరణ్ కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. సర్వే నంబర్ 311, 301, 313లో అక్రమాలు జరిగితే నిగ్గు తేలుస్తామని సవాల్ చేశారు. ఈ భూములన్ని సత్యం రామలింగరాజువని, డీ అండ్ యూ కంపెనీ పేరు మీద భూములు ట్రాన్స్‌ఫర్ చేశారని చామల తెలిపారు. వేరే కంపెనీ నుంచి ఈ భూములను ప్రదీప్‌రెడ్డి పేరుపై ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారని, 111 జీవోతో సత్యం రామలింగరాజు ఆస్తులు స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు.సత్యం రామలింగరాజు కంపెనీ నుంచి ఈ భూములు రాజేష్‌కు బదిలీ అయ్యాయని, రాజేష్ నుంచి ఈ భూములు ప్రదీప్‌రెడ్డికి బదిలీ అయ్యాయని తెలిపారు. ఈ భూములు కేటీఆర్‌కు స్నేహితుడు ఇచ్చినట్లు ఆధారాలు లేవని, అధికార దుర్వినియోగం చేసి కేటీఆర్, హరీశ్‌రావు భూములు కొల్లగొట్టారని వమర్శించారు.

## బొత్స సత్యనారాయణ కూతురు అనూషకు వైసీపీలో కీలక పదవి



**అమరావతి:** ఉత్తరాంధ్ర వైసీపీలో కొత్త తరం నాయకత్వం క్రియాశీల రాజకీయాల్లోకి బొత్స సత్యనారా యణ కుమార్తె భీమిలి వైసీపీ సమన్వయకర్తగా బొత్స అనూష నియామకం ఉత్తరాంధ్ర రాజకీ యాల్లో మరో సంచలనం నమోదైంది. వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కుమార్తె బొత్స అనూష ప్రత్యక్ష, క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. వైసీపీ అధినేత జగన్ ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్తగా అనూషను నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. భీమిలి పరిధిలో క్షేత్రస్థాయి నాయకులను, విస్తృత కేడర్‌ను సమాయత్తం చేస్తూ పార్టీని బలోపేతం చేసే కీలక బాధ్యతను ఆమెకు అప్పగిం చారు.గతంలో ధీరా ఫౌండేషన్, సత్య ఎడ్యుకేషన్ సొసైటీలకు డైరెక్టర్‌గా వ్యవహరిస్తూ పలు ఉచిత వైద్య, సామాజిక కార్యక్రమాల ద్వారా గుర్తింపు పొందిన అనూష, తండ్రి బాటలోనే నడుస్తూ ప్రజలకు సేవ చేయడానికి సిద్ధమయ్యారు. ఇప్పుడు అధికారికంగా భీమిలి సమన్వయకర్తగా నియామకం కావడంతో ఉత్తరాంధ్రలో వైసీపీ తరపున కొత్త తరం నాయకత్వం రూపుదిద్దుకుంటోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## విశాఖకు సీఎం చంద్రబాబు.. వేలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు

**విశాఖ:** విశాఖలో 28,445 కుటుంబాలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయనున్న సీఎం చంద్రబాబు రూ.8,874 కోట్ల విలువైన 399 ఎకరాల భూమి క్రమబద్ధీకరణకు ప్రభుత్వం శ్రీకారం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పేదల సొంతింటి కలకు లభించిన చట్టబద్ధ హక్కు పట్టాల పంపిణీతో లక్షాధికారులు అవుతా మంటూ లబ్ధిదారుల ఆనందోత్సాహాలు గత ప్రభుత్వ హయాంలో భూములు కోల్పోతామని భయపడ్డామన్న స్థానికులు దశాబ్దాలుగా నలుగుతున్న అతి పెద్ద సమస్యకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపింది. విశాఖపట్నం లో ఏళ్ల తరబడి నివాసముంటున్నప్పటికీ తమ ఇళ్లపై ఎలాంటి హక్కులు లేక అభద్రతాభా వంతో గడుపుతున్న వేలాది పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తోంది. సీఎం చంద్రబాబు కాసేపట్లో విశాఖ చేరుకుని, నగరంలోని 28,445 కుటుంబాలకు ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ పట్టాలను పంపిణీ చేయనున్నారు. ఈ చారిత్రక కార్యక్రమం ద్వారా సుమారు రూ.8,874 కోట్ల విలువైన 399 ఎకరాల భూమిపై పేదలకు సంపూర్ణ



హక్కులు లభించనున్నాయి.విశాఖ చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించడం ఇదే తొలిసారి. 11 మండలాల పరిధిలోని 19,33,853 చదరపు గజాల భూమిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసింది. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సభా ప్రాంగణంలోనే నియోజకవర్గాలు, వార్డుల వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి పట్టాల పంపిణీకి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. విశాఖ రూరల్ మండలంలో అత్యధికంగా 9,261 కుటుంబాలు లబ్ధి పొందుతుండగా, గాజువాక, ములగాడ, గోపాలపట్నం, పెందుర్తి వంటి ప్రాంతాల్లోనూ వేలాది కుటుంబాలకు పట్టాలు అందనున్నాయి.ఈ కార్యక్రమం నేపథ్యంలో లబ్ధిదారుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. 35-40 ఏళ్లుగా నివాసముంటున్నా తమ ఇళ్లపై తమకు హక్కు లేదని, ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడ్డామని లబ్ధిదారులు చెబుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీఆర్ బాండ్ల కుంభకోణం పేరుతో తమ స్థలాలను కొట్టేస్తారేమోనని తీవ్ర ఆందోళన చెందామని పెద్దజాలరిపేట వాసులు నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం చొరవతో తమకు పట్టాలు వస్తుండటంతో లక్షాధికారులయ్యామని, తమ స్థలాల విలువ ఒక్కసారిగా రెట్టింపు అయిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'పేదలకు పట్టాభిషేకం' పేరుతో కూటమి నేతలు లబ్ధిదారులను ఈ కార్యక్రమానికి సాదరంగా ఆహ్వానించారు. దీంతో విశాఖలోని పలు కాలనీల్లో పండుగ వాతావరణం నెలకొంది.

## రాష్ట్రంలో లోక్ అదాలత్‌కు భారీ స్పందన - ఒక్కరోజే 2.22 లక్షల కేసులు పరిష్కారం

**విజయనగరం:** జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లకు భారీ స్పందన లభించింది. శనివారం ఒక్క రోజే 2,22,770 పైగా కేసులు పరిష్కారమయ్యాయి. రూ.212.49 కోట్లకు పైగా పరిహారం చెల్లింపునకు అవార్డులు జారీచేశారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, ఏపీ న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ రవినాథ్ తిల్హరి, హైకోర్టు న్యాయసేవల కమిటీ ఛైర్మన్ జస్టిస్ బట్టు దేవానంద్ మార్గదర్శకాల్లో రాష్ట్రంలోని దిగువ న్యాయస్థానాల్లో శనివారం 441 లోక్ అదాలత్ బెంచ్‌లు నిర్వహించారు. శనివారం సాయంత్రా నికి రాజీకి అవకాశమున్న 2,22,770 కేసులను ఇరువర్గాల మధ్య సామరస్యపూ ర్వకంగా పరిష్కరించారు.హైకోర్టు ప్రాంగణంలో ఏపీ హైకోర్టు న్యాయసేవల కమిటీ ఆధ్వర్యంలో మొత్తం నాలుగు లోక్ అదాలత్ బెంచ్‌లను



నిర్వహించారు. జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి, జస్టిస్ కుంచం మహేశ్వరరావు, జస్టిస్ ఆలపాటి గిరిధర్, జస్టిస్ చింతలపూడి పురుషోత్తం కుమార్‌లు ఆయా బెంచ్‌లకు అధ్యక్షత వహించారు. 76 కేసులను పరిష్కరించారు. రూ.1.26 కోట్ల పరిహారం అందజేసేందుకు అవార్డులు జారీచేశారు. అలాగే విశాఖపట్నం లోని రుణ వసూళ్ల ట్రైబ్యునల్(డీఆర్టీ) బెంచ్‌లో 13 కేసులను పరిష్కరించి రూ.46.11 కోట్ల పరిహార చెల్లింపునకు అవార్డులు జారీచేశారు.సామరస్యపూర్వకంగా పరిష్కరించడం : ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని గురజాల కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 43 ఏళ్లనాటి 71.51 ఎకరాల భూసేకరణకు సంబంధించిన అప్పీళ్లను సామరస్యపూర్వకంగా పరిష్కరించడం విశేషం. సుదీర్ఘ కాలం కొనసాగిన వివాదానికి పరస్పర అంగీకారంతో తెరపడింది. దీంతో భూములిచ్చిన రైతులకు ఉపశమనం లభించింది. మాచర్ల మండలం, కొత్తపల్లి గ్రామంలో 400/220 కేవీ సబ్‌స్టేషన్‌ఏర్పాటు కోసం 1983లో 71.51 ఎకరాలు వ్యవహారమైగురజాలలోని పదో అదనపు జిల్లా కోర్టులో 24 అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో ఈ అప్పీళ్లను ఇరుపక్షాల మధ్య సామరస్య పూర్వకంగా పరిష్కరించారు. ఈ కేసులను పరిష్కరించుకోవడానికి ముందుకొచ్చిన రైతులు, పరిష్కార కార్యక్రమంలో పాల్గొన్న న్యాయాధికారులను గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి(పీడీజే) బి.సాయి కల్యాణ చక్రవర్తి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభినందించారు. గుంటూరు జిల్లా న్యాయశాఖ మరో రికార్డు : రాష్ట్రస్థాయిలో సివిల్ కేసుల పరిష్కారంలో ఉమ్మడి గుంటూరు జిల్లా న్యాయశాఖ మరోసారి రికార్డు సృష్టించింది. జాతీయ లోక్ అదాలత్‌లో వరుసగా ఆరోసారి మొదటిస్థానాన్ని కైవసం చేసుకుంది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాధ్యమైంది. శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 1,041 సివిల్ కేసుల పరిష్కారంతో ఉమ్మడి గుంటూరు జిల్లా తొలిస్థానంలో, 489 కేసుల పరిష్కారంతో తూర్పుగోదావరి జిల్లా రెండో స్థానంలో, 446 కేసుల పరిష్కారంతో కృష్ణాజిల్లా మూడోస్థానంలో నిలిచాయి.

## మరోసారి యూరప్ పర్యటనకు జగన్.. షరతులతో సీబీఐ కోర్టు అనుమతి



**అమరావతి:** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఆయన విదేశీ పర్యటనకు హైదరాబాద్ నాంపల్లిలోని సీబీఐ ప్రత్యేక కోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. కుటుంబ సమేతంగా యూరప్‌లోని తన కుమార్తెల వద్దకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు, 15 రోజుల పర్యటనకు సమ్మతి తెలిపింది.న్యాయస్థానం ఆదేశాల ప్రకారం... అక్టోబర్ 1 నుంచి నవంబర్ 30వ తేదీల మధ్య 15 రోజుల వ్యవధిలో జగన్ యూరప్ పర్యటనను పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. అయితే పర్యటనకు బయల్దేరే ముందు సమగ్ర ప్రయాణ ప్రణాళికను కోర్టుకు, సీబీఐ అధికారులకు సమర్పించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. విదేశీ పర్యటనలో అందుబాటులో ఉండే ఫోన్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ వివరాలను దర్యాప్తు సంస్థకు తప్పనిసరిగా అందించాలని కోర్టు కీలక షరతులు విధించింది.

## కొప్పర్తి-కడప బైపాస్ రహదారికి రూ.304.44 కోట్లు.. కేంద్రానికి పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు..



**అమరావతి:** కొప్పర్తి ఇండస్ట్రియల్ ఏరియాను కడప బైపాస్‌తో అనుసంధానించే రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు రూ.304.44 కోట్లు కేటాయించినట్లు కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శుక్రవారం తెలిపారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించారు. నిధుల కేటాయించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మౌలిక వసతులు, పారిశ్రామిక అభివృద్ధికి కేంద్రం అందిస్తున్న సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కొప్పర్తి-కడప బైపాస్ కనెక్టివిటీ రాయలసీమ పారిశ్రామిక అభివృద్ధికి ఉపయోగపడుతుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో కొప్పర్తి కీలక ప్రాంతంగా ఉందని తెలిపారు. కొత్త రహదారి అందుబాటులోకి వస్తే కొప్పర్తి ఇండస్ట్రియల్ ఏరియాకు రాకపోకలు, పారిశ్రామిక సరకు రవాణా మరింత సులభతరం కానున్నాయని పేర్కొన్నారు. దీని ద్వారా రాయలసీమ ప్రాంతంలో పెట్టుబడులకు మరింత అనుకూల వాతావరణం ఏర్పడటంతో పాటు ఉపాధి అవకాశాలు, వాణిజ్య కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

## సాంస్కృతికి పునరుజ్జీవనానికి ఏపీ సర్కార్ కట్టుబడి ఉంది: మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, సెప్టెంబర్ 19:** మహాకవి బోయి భీమన్న ప్రాతఃస్మరణీయుడని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. (శనివారం) విజయవాడలో ఏపీ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మహాకవి బోయి భీమన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అర్హులైన కళాకారులందరికీ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో త్వరలోనే ఐడీ కార్డులు అందిస్తామన్నారు. రాజమహేంద్రవరం తెలుగు వర్సిటీకి 'బోయి భీమన్న కళాపీఠం' తరలింపుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఏపీలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలోని ఏపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. భీమన్న రచనలు సమాజంలో ఎంతో స్పృహను, చైతన్యాన్ని రగిలించాయని వెల్లడించారు. నేటి తరానికి



మహామహుల రచనలను అందించి సామాజిక వికాసానికి దోహదపడతామని తెలిపారు. భాషా సాంస్కృతిక శాఖలోని ఉప విభాగాలను శ్రీకృష్ణదేవరాయల భువన విజయంలోని అష్టదిగ్గజాలతో పోల్చవచ్చని మంత్రి దుర్గేష్ చమత్కరించారు.

జయంతి ఉత్సవాల్లో భాగంగా బోయి భీమన్న జీవిత ఛాయాచిత్రమాలికను మంత్రి పరిశీలించారు. మహాకవి బోయి భీమన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అవార్డు గ్రహీత, ప్రముఖ రచయిత భూసురపల్లి వెంకటేశ్వర్లుకు 'బోయి భీమన్న అవార్డు-2026' ప్రదానం చేయడంతో పాటు.. రూ. 2 లక్షల పారితోషికాన్ని కందుల దుర్గేష్ అందజేశారు.

## భూలావాదేవీలు ఉన్నవారే పార్టీ మారారు: మేనల్లుడు టీడీపీలో చేరిన సందర్భంగా బొత్స సత్యనారాయణ

**అమరావతి:** ఇటీవలే టీడీపీలో చేరిన బొత్స మేనల్లుడు చిన్న శ్రీను స్వార్థపూరిత రాజకీయాలు చేసేవారు పార్టీకి అవసరం లేదన్న బొత్స నిబద్ధత కలిగిన కార్యకర్తలే వైసీపీకి అసలైన బలం అని వ్యాఖ్య పదవులు, భూ లావాదేవీలు, సొంత వ్యాపార ప్రయోజనాలలో మునిగితేలిన నాయకులే ఈ రోజు వైసీపీని వీడి ఇతర పార్టీల్లోకి వెళ్తున్నారని వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇటీవలే బొత్స మేనల్లుడు చిన్న శ్రీను టీడీపీలో చేరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బొత్స చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేపుతున్నాయి. సమాజంలో గౌరవంగా ఉన్న ఏ ఒక్క నీతివంతమైన కుటుంబం కూడా తెలుగుదేశం పార్టీ వైపు చూడటం లేదని బొత్స అన్నారు. స్వార్థపూరిత లాలూచీ రాజకీయం చేసే వ్యక్తులు పార్టీకి అవసరం లేదని... ప్రజాసేవకే ప్రాధాన్యమిచ్చే గౌరవప్రదమైన కుటుంబాలు, నిబద్ధత కలిగిన కార్యకర్తలే వైసీపీకి అసలైన బలం అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు తమ ప్రభావాన్ని అడ్డుపెట్టుకుని భూదందాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు నడిపిన వారే ఇప్పుడు స్వలాభం కోసం జంప్ అయ్యారని మండిపడ్డారు. రాజకీయాల్లో హెచ్చుతగ్గులు సహజమని, స్వార్థపరులు వీడటం వల్ల పార్టీకి ఎలాంటి నష్టం జరగకపోగా, మరింత ప్రక్షాళన జరిగి నిజమైన నాయకత్వంతో బలోపేతమవుతుందని బొత్స ధీమా



వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో కష్టపడే ప్రతి సాధారణ కార్యకర్తకు, నాయకుడికి తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న ప్రజావ్యతిరేక పాలనతో ప్రజలు విసిగిపోయారని, రాబోయే రోజుల్లో వైసీపీ మళ్లీ పూర్తి మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కోసం శ్రమించే కార్యకర్తల కష్టాన్ని వృథా పోనివ్వమని, అందరినీ కలుపుకుని మళ్లీ ప్రజాదరణ పొందుతామని పిలుపునిచ్చారు

## కార్యకర్తలకే అభివృద్ధి పనులు.. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి కీలక నిర్ణయం



**ఎన్టీఆర్ జిల్లా, సెప్టెంబర్ 19:** తిరువూరు నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల్లో పార్టీ కార్యకర్తలకు అవకాశం కల్పించేలా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు పెద్ద కాంట్రాక్టర్లకే పరిమితమైన అభివృద్ధి పనుల్లో స్థానికంగా పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు అవకాశం కల్పించే విధానానికి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లకు కాకుండా కార్యకర్తలకు అప్పగించాలని నిర్ణయించారు. 'కార్యకర్తే కాంట్రాక్టర్' అంటూ పార్టీ కేడర్‌కు కొలికపూడి శ్రీనివాసరావు ఈ అవకాశం కల్పించారు. అధికారుల సమక్షంలో దాదాపు రూ.10 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సంబంధించిన వర్క్ ఆర్డర్ కాపీలను కార్యకర్తలకు ఎమ్మెల్యే అందజేశారు.తిరువూరు నియోజకవర్గంలో పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ, కష్టకాలంలో అండగా నిలిచిన క్షేత్రస్థాయి కార్యకర్తలకు ఉచితంగా బజాజ్ ప్లాటినా బైక్‌లను కూడా ఎమ్మెల్యే అందజేశారు. స్థానిక అభివృద్ధి పనుల్లో కార్యకర్తలను భాగస్వామ్యం చేస్తూ ఈ వినూత్న నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. పార్టీకి కార్యకర్తలే అసలైన వెన్నెముక అని కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# రాష్ట్రపతి ఏడీసీగా మేజర్ నవ్య షెకావత్ నియామకం- తొలి మహిళా ఆర్మీ అధికారిగా రికార్డు

**న్యూ ఢిల్లీ ::** రాజస్థాన్‌కు ప్రాంతానికి చెందిన మేజర్ నవ్య షెకావత్ అరుదైన మైలురాయిని చేరుకున్నారు. సికార్ జిల్లాలోని కెర్పురా గ్రామానికి చెందిన మేజర్ నవ్య రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఏడీసీగా నియామకమయ్యారు. దీంతో ఈ ఘనత సాధించిన మొదటి ఆర్మీ మహిళా అధికారిగా రికార్డు సృష్టించారు. దేశంలో రాష్ట్రపతికి ఏడీసీగా నియమితులైన రెండో మహిళా అధికారిగా నిలిచారు. 2025లో ఇండియన్ నేవీకి చెందిన లెఫ్టినెంట్ కమాండర్ యశస్వి సోలంకి ఈ పదవిని చేపట్టిన తొలి మహిళగా రికార్డు సృష్టించారు. ఇప్పుడు ఆర్మీ నుంచి నవ్య షెకావత్ ఆ గౌరవాన్ని దక్కించుకున్నారు. జులై 2026లో ఈ నియామకం జరగ్గా, ప్రస్తుతం ఆమె రాష్ట్రపతి భవన్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మూడు తరాలు సైన్యంలోనేమేజర్ నవ్య షెకావత్‌ది పూర్తిగా సైనిక కుటుంబం. సికార్ జిల్లాలోని కేర్పురా అనే చిన్న గ్రామానికి చెందిన నవ్య కుటుంబం మూడు తరాల వారు సైన్యంలో పనిచేశారు. ఆమె తాత భన్వర్ సింగ్ షెకావత్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో వింగ్ కమాండర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. ఆమె తండ్రి గ్రూప్ కెప్టెన్ కరణ్ సింగ్ షెకావత్ ప్రస్తుతం ఎయిర్‌ఫోర్స్‌లోనే ఉన్నత హోదాలో సేవలు అందిస్తున్నారు. మూడో తరమైన నవ్య ప్రస్తుతం ఆర్మీలో మేజర్‌గా పనిచేస్తున్నారు.



సీడీఎస్ పరీక్ష ద్వారా సైన్యంలోకి ప్రవేశంనవ్య తన స్కూలు, కాలేజీ చదువులు పూర్తి చేసిన తర్వాత సైన్యంలో సేవలందించాలని అనుకున్నారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహించే కఠినమైన యూపీఎస్సీ 'సీడీఎస్' పరీక్షను రాశారు. తొలి ప్రయత్నంలోనే ఆ పరీక్షలో మంచి మార్కులు సాధించారు. ఆ తర్వాత చెన్నైలోని ప్రతిష్టాత్మక 'ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ'లో శిక్షణ తీసుకున్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత 2021వ సంవత్సరంలో ఆమెకు భారతీయ సైన్యంలోని 'ఆర్మీ సర్వీస్ కార్ప్స్' విభాగంలో అధికారిగా అవకాశం లభించింది. ఈ విభాగం సైన్యానికి కావాల్సిన ఆహారం, వస్తువులు, రవాణా, ఇతర ముఖ్యమైన సహాయాలను అందిస్తుంది. ఈ శాఖలో అంకితభావంతో పనిచేస్తూ కేవలం ఐదేళ్లలోనే మేజర్ స్థాయికి ఎదిగారు. ఇప్పుడు నేరుగా రాష్ట్రపతి భవన్ వరకు వెళ్లి దేశం దృష్టిని ఆకర్షించారు.రాష్ట్రపతి ఏడీసీ అంటే ఏమిటి? ఆ పోస్టు ఎందుకంత ప్రత్యేకం?చాలామందికి ఏడీసీ అంటే ఏమిటో తెలియదు. రాష్ట్రపతి అధికారికంగా పాల్గొనే పర్యటనలు, సమావేశాలు, పరేడ్‌లు, ముఖ్యమైన కార్యక్రమాల్లో రాష్ట్రపతికి సహాయకులుగా ఉండే ప్రత్యేక సైనిక అధికారులనే 'ఏడీసీ' అంటారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రతి కార్యక్రమం సజావుగా జరిగేలా చూసుకోవడం వీరి ప్రధాన బాధ్యత. విదేశీ అతిథులు వచ్చినప్పుడు వారికి మర్యాదలు చేయడం, ప్రొటోకాల్ అమలు చేస్తారు. సాధారణంగా రాష్ట్రపతికి సహాయకులుగా ఐదుగురు ఏడీసీలు ఉంటారు. వీరిలో ముగ్గురు ఆర్మీ నుంచి, ఒకరు నేవీ నుంచి, మరొకరు ఎయిర్‌ఫోర్స్ నుంచి ఎంపికవుతారు. ఇప్పుడు ఆర్మీ నుంచి ఎంపికైన వారిలో మేజర్ నవ్య ఒకరు.మహిళా సాధికారతకు ప్రతీకదేశ రక్షణ రంగంలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాదు, అత్యున్నత నాయకత్వ స్థానాలను కూడా అధిరోహించగలరని మేజర్ నవ్య షెకావత్ నిరూపించారు చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో పురుషులతో సమానంగా కఠినమైన శిక్షణను పూర్తి చేసి కోట్లాది మంది బాలికలకు, యువతులకు ఆమె ఒక రోల్ మోడల్‌గా నిలిచారు. సికార్ జిల్లాలోని కేర్పురా లాంటి చిన్న గ్రామం నుంచి దేశంలోనే అత్యున్నత కార్యాలయమైన రాష్ట్రపతి భవన్‌కు చేరుకోవడం సాధారణ విషయం కాదు. 2021లో సైన్యంలో అధికారిగా ప్రస్థానం మొదలుపెట్టి, ఐదేళ్లలోనే మేజర్ పదవిని అందుకోవడం, ఆ తర్వాత రాష్ట్రపతి ఏడీసీగా నియామకమైన అందరి దృష్టిని ఆకర్షించారు.

# మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ.. అభ్యర్థిత్వం ఉపసంహరించుకున్న రబియుల్..




**పశ్చిమ బెంగాల్:** పశ్చిమ బెంగాల్‌లో జరగనున్న అసెంబ్లీ ఉప ఎన్నికలకు ముందు తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ వర్గానికి మరో ఎదురుదెబ్బ తగిలింది. నందిగ్రామ్ ఉప ఎన్నికలో టీఎంసీ తరఫు నుంచి బరిలోకి దిగిన సంచిత పోటీ నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. తాజాగా రెజీనగర్ నుంచి పోటీ చేయాల్సిన రబియుల్ ఆలం చౌదరి కూడా తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు రెజీనగర్ ఉప ఎన్నికలో మమతా బెనర్జీ వర్గం తరఫున రబియుల్ ఆలం చౌదరిని సెప్టెంబర్ 13న అభ్యర్థిగా ప్రకటించారు. నందిగ్రామ్, రెజీనగర్ రెండు నియోజకవర్గాలకు అక్టోబర్ 6న పోలింగ్ జరగనుంది. ఆ ఎన్నికలకు ముందే టీఎంసీ అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్నారు. ఎన్నికల గుర్తుకు సంబంధించిన వివాదం కారణంగానే పోటీ నుంచి తప్పుకుంటున్నట్టు ఆలం రబియుల్ పేర్కొన్నారు. కొత్త ఎన్నికల గుర్తును ఓటర్లకు పరిచయం చేయడానికి సమయం తక్కువగా ఉందని, పార్టీ కార్యకర్తలను క్షేత్రస్థాయిలో సమర్థంగా సమీకరించడానికి కూడా తగిన సమయం లేదని ఆయన పేర్కొన్నారు ప్రస్తుతం మమతా బెనర్జీ వర్గంతో పాటు రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని ప్రత్యర్థి వర్గం మధ్య తృణమూల్ కాంగ్రెస్ పేరు, గుర్తు కోసం వివాదం నెలకొంది . ఈ వివాదంపై ఎన్నికల సంఘం విచారణ కొనసాగిస్తోంది. రెజీనగర్ పరిణామానికి ముందు నందిగ్రామ్‌లో మమతా బెనర్జీ వర్గం అభ్యర్థి సంచిత కూడా ఉప ఎన్నికల బరిలో నుంచి తప్పుకున్నారు. దీంతో మమత వర్గం ప్రకటించిన ఇద్దరూ అసెంబ్లీ అభ్యర్థులూ పోటీ నుంచి వైదొలిగినట్టైంది.

# ఢిల్లీ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రాకేశ్ మెహతా ఆత్మహత్య..!

**ఢిల్లీ :**ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాకేశ్ మెహతా ఆత్మహత్య చేసుకున్నారు. 74 ఏళ్ల రాకేశ్ మెహతా తీవ్ర విషాదకర రీతిలో ప్రాణాలు తీసుకున్నారు. నోయిడా సెక్టార్–82 లోని కేంద్రీయ విహార్–2 సొసైటీలో ఉన్న తన ఫ్లాట్‌లో ఆయన ఉరివేసుకున్నారు. మృతదేహం వద్ద లభ్యమైన సూసైడ్ నోట్‌లో తాను గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, మానసిక ఆందోళనల కారణంగానే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని పోలీసులు వెల్లడించారు.రాకేశ్ మెహతా 1975 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారి. మాజీ ముఖ్యమంత్రి దివంగత షీలా దీక్షిత్ హయాంలో ఆయన 2007 నుంచి మూడేళ్లకుపైగా ఢిల్లీ ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. ఎంసీడీ కమిషనర్‌గా పనిచేయడంతోపాటు, 2010లో ఢిల్లీ వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణలోను, ఢిల్లీ రవాణా, విద్యుత్ విప్లవాత్మక మార్పుల్లో ఆయన కీలక భూమిక పోషించారు. గత ఐదేళ్లుగా



ఆయన ఈ నోయిడా ఫ్లాట్‌లో ఒంటరిగా నివసిస్తున్నారు. ఆయన భార్య (రిటైర్డ్ ఐఏఎస్ అధికారిణి) డెహ్రాడూన్‌లో నివసిస్తుండగా, కుమార్తె లండన్‌లో ఉన్నారు.కుటుంబసభ్యులు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో అపార్ట్‌మెంట్ సెక్యూరిటీ వెళ్లి చూడగా ఆయన ఉరివేసుకుని కనిపించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం- దాదాపు ఖరారు అయినట్లే

**న్యూ ఢిల్లీ :**భారత్– అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం దా దాపు ఖరారైనట్లు కేంద్ర వాణిజ్య కార్యదర్శి రా జేశ్ అగర్వాల్ తెలిపారు. ఒప్పందంలోని కొన్ని అంశాలపై ఇరు దేశాలు ఇంకా చర్చిస్తున్నాయని పేర్కొన్నారు. సరైన సమయంలో ఒప్పందంపై సంతకాలు చేస్తామని స్పష్టం చేశారు. ఇరు దేశాలు పరస్పరం తమ మార్కెట్లలో ప్రాధాన్య ప్రాప్యత కల్పించుకునే విధంగా ఒప్పందాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. ముంబయిలో జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్– 2026 సందర్భ ంగా మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు."భారత్ సాధారణంగా మోస్ట్ ఫేవర్డ్ నేషన్ (ఎంఎఫ్?ఎన్) టారిఫ్ విధానాన్ని అనుసరిస్తుంది. అమెరికా ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ టారిఫ్‌ల విధానంలో పనిచేస్తోంది. దీంతో భారత్‌కు వ్యత్యాసాలను, ప్రాధాన్య మార్కెట్ ప్రాప్యత కల్పించేలా ఒక ప్రత్యేక వ్యవస్థ అవసరం. ఇరువైపులా వ్యాపార వర్గాలు ఇప్పటికే చురుకుగా పరస్పరం చర్చలు జరుపుతున్నాయి. రెండు ప్రభుత్వాల మధ్య కుదిరిన సమగ్ర అవగాహనపై వ్యాపార



సంస్థలు సంతృప్తిగా ఉన్నాయి. అలాగే భారత్–చిలీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్?టీఏ) తుది దశకు చేరింది. కొన్ని అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. వచ్చే రెండు, మూడు నెలల్లో గణనీయమైన పురోగతి ఉంటుందని ఆశిస్తున్నాం. ఇక భారత్–న్యూజిలాండ్ ఎఫ్‌టీఏను వీలైనంత త్వరగా అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. అక్టోబర్‌లో ఇది అమలులోకి వచ్చే అవకాశం ఉంది"--రాజేశ్ అగర్వాల్, కేంద్ర వాణిజ్య కార్యదర్శిఎగుమతులపై రవాణా ఖర్చుల ప్రభావం తక్కువే ఎగుమతిదారులను ప్రభావితం చేస్తున్న రవాణా ఖర్చుల గురించి రాజేశ్ అగర్వాల్ మాట్లాడారు. అంతర్జాతీయ సరుకు రవాణా ఖర్చులు పెరగడం వల్ల ఎగుమతిదారులు ప్రభుత్వం సారించిందని తెలిపారు. ఎగుమతిదారులకు తగినంత షిప్‌లు, కంటైనర్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రవాణా ఆలస్యాలు, అదనపు వ్యయాలను తగ్గించేందుకు ప్రభుత్వం ఎగుమతి దారులతో కలిసి పనిచేస్తోందన్నారు. అయితే ప్రస్తుతానికి అధిక ఫ్రైట్ ఛార్జీల ప్రభావం అంచనా వేసినంత తీవ్రంగా కనిపించడం లేదని తెలిపారు. తొలి నాలుగు నెలల్లో దేశ ఎగుమతులు 15 శాతానికిపైగా పెరగడమే ఇందుకు సంకేతమని పేర్కొన్నారు. ప్రపంచ ఫిన్‌టెక్ మార్కెట్‌లో భారత్‌కు భారీ అవకాశాలుభారత్ డిజిటల్ చెల్లింపులు, రుణాలు, బీమా, ట్రేడ్ ఫైనాన్స్ రంగాల్లో సాధించి అనుభవాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించే అవకాశం ఉందని రాజేశ్ అగర్వాల్ అన్నారు. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాల్లో భారత ఫిన్‌టెక్ సేవలకు విస్తృత అవకాశాలున్నాయని చెప్పారు. విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు స్వదేశానికి పంపే నగదుపై ప్రస్తుతం సగటున 5--6 శాతం వరకు రెమిటెన్స్ ఛార్జీలు ఉంటున్నాయని తెలిపారు. వీటిని 3 శాతానికి తగ్గించగలిగితే భారతీయ వలస కార్మికుల చేతికి అదనంగా 500 కోట్ల డాలర్ల వరకు చేరే అవకాశం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇదే స్థాయిలో ఛార్జీలు తగ్గితే వలస జనాభాకు దాదాపు 3,000 కోట్ల డాలర్ల ప్రయోజనం కలగవచ్చని వివరించారు.ప్రపంచ ఈ కామర్స్ వాణిజ్యం సుమారు ట్రిలియన్ డాలర్ల స్థాయిలో ఉండగా, అందులో భారత వాటా ప్రస్తుతం దాదాపు 500 కోట్ల డాలర్లేనని అగర్వాల్ తెలిపారు. ఈ రంగంలో భారత్ మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. గత ఐదేళ్లలో భారత్ తొమ్మిది వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని తెలిపారు. వాటి పరిధిలో ఉన్న దేశాల మొత్తం జీడీపీ విలువ సుమారు 60 ట్రిలియన్ డాలర్లు అని చెప్పారు.

# జాతీయ క్రీడా చట్టం పరిధిలోకి వీటిని ఎందుకు తీసుకురాకూడదని సుప్రీం ప్రశ్న

**న్యూ ఢిల్లీ :**భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ), రాష్ట్రాల క్రికెట్ అసోసియేషన్లను 'జాతీయ క్రీడా పరిపాలన చట్టం, 2025' పరిధిలోకి ఎందుకు తీసుకురాకూడదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. బీసీసీఐ వ్యవహారానికి సంబంధించి కొన్ని క్రికెట్ సంస్థలు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేస్తూ అత్యున్నత ధర్మాసనం మంగళవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. చీఫ్? జస్టిస్? సూర్యకాంత్?, జస్టిస్? జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్? వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారణ చేసింది. తమ ఆఫీస్? బేరర్ల సేవా నిబంధనలు ప్రస్తుతం అమలులో ఉన్న జాతీయ క్రీడా పరిపాలన చట్టం, 2025 పరిధిలోకి ఎందుకు రాకూడదో తెలుసుకొని, తగిన సమాచారం ఇవ్వాలని ధర్మాసనం బీసీసీఐ, రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్లకు తరఫున హాజరైన న్యాయవాదులను ఆదేశించింది.వాస్తవానికి, సుప్రీంకోర్టు 2014 నుంచి బీసీసీఐకి సంబంధించిన ఒక పిటిషన్?ను విచారణ చేస్తోంది. దీనిపై అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక అనుబంధ పిటిషన్లు దాఖలవుతూనే ఉన్నాయి. అత్యంత సంపన్నమైన క్రికెట్ బోర్డుగా బీసీసీఐకు పేరుంది. దీనికి ఒక ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపొందించడం కోసం, సుప్రీంకోర్టు



గతంలో మాజీ సీజేఐ ఆర్?.ఎం.లోధా నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత బీసీసీఐ నిర్మాణం, నిర్వహణ, పనితీరులో సంస్కరణలకు సంబంధించి ఆ కమిటీ చేసిన సిఫార్సులను అత్యున్నత న్యాయస్థానం ఆమోదించింది. 2022 సెప్టెంబర్?లో బీసీసీఐ రాజ్యాంగంలో సవరణలు చేయడానికి సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. దీని ప్రకారం ఒక ఆఫీస్? బేరర్? రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్?లో 6 సంవత్సరాలు, బీసీసీఐలో 6 సంవత్సరాలు కలిపి 12 ఏళ్లపాటు నిరంతరాయంగా పనిచేయవచ్చు. ఆ తర్వాత సదరు వ్యక్తి మళ్లీ ఆఫీస్ బేరర్?గా పనిచేయాలంటే, కచ్చితంగా మూడు సంవత్సరాల విరామ కాలం (కూలింగ్–ఆఫ్? పీరియడ్?) తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.ఒక ఆఫీస్? బేరర్ బీసీసీఐ, రాష్ట్ర క్రికెట్ సంఘంలో ఒక నిర్దిష్ట పదవిలో వరుసగా రెండు పర్యాయాలు పనిచేసిన తర్వాత, తప్పనిసరిగా మూడేళ్ల విరామ కాలం పాటించాల్సి ఉంటుంది. అయితే గతంలో అత్యున్నత న్యాయస్థానం ఆమోదించిన బీసీసీఐ రాజ్యాంగం ప్రకారం, రాష్ట్ర క్రికెట్ సంఘంలో లేదా బీసీసీఐలో మూడేళ్ల చొప్పున వరుసగా రెండు పర్యాయాలు పనిచేసిన ఎవరైనా సరే, తప్పనిసరిగా మూడేళ్ల కూలింగ్–ఆఫ్? కాలం పాటించాల్సి ఉండేది.ఈ 2026 మే నెలలో క్రీడా సంస్థల నిర్వహణను మెరుగుపరచడానికి, వివాదాలను వేగంగా పరిష్కరించడం కోసం కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ "జాతీయ క్రీడా పరిపాలన చట్టం" (ఎన్?ఎస్?జీ) కింద కొత్త నిబంధనలను నోటిఫై చేసింది. బీసీసీఐ, రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్లు ఈ ఎన్?ఎస్?జీ చట్టం, దాని కింద రూపొందించిన నిబంధనల పరిధిలోకి రావడానికి అంగీకరిస్తే, క్రికెట్ సంస్థల పనితీరు, నిర్వహణకు సంబంధించిన అన్ని కేసులు స్పోర్ట్స్ ట్రిబ్యునల్ పరిధిలోకి వస్తాయి. అంతేకాదు

# సూరత్ టెక్స్‌టైల్ మార్కెట్‌లో భారీ అగ్నిప్రమాదం

**సూరత్:**సూరత్‌లోని (గుజరాత్) సరోలీ ప్రాంతంలో బుధవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఓ భవనంలోని పై అంతస్తుల్లో ఒక్కసారి మంటలు చెలరేగడం పెను కలకలానికి దారి తీసింది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక శాఖ స్పందించింది. సిబ్బంది 15 ఫైర్ ఇంజిన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను



అదుపు చేయడం ప్రారంభించారు. ఈ ఘటనలో ఎవరైనా గాయపడ్డారా? లేదా అనే వివరాలు ఇంకా తెలియాల్సింది. ఆస్తినష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలు కూడా ఇంకా తెలియరాలేదు.జాతీయ మీడియా కథనాల ప్రకారం, బుధవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. దాదాపు ఐదు గంటలుగా మంటలు ఎగసిపడుతూనే ఉన్నాయి. మంటలను అదుపు చేసేందుకు సిబ్బంది తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మార్కెట్‌లో భారీ స్థాయిలో వస్త్రాలను నిల్వ చేయడంతో ఆస్తినష్టం ఎక్కువగా ఉండవచ్చన్న భయాలు నెలకొన్నాయి.–

# కొత్త ప్రపంచ పటం .. ఐక్యరాజ్యసమితి తీర్మానానికి అనుకూలంగా ఇండియా ఓటు

**న్యూయార్క్:** కొత్త ప్రపంచ పటాన్ని రూపొందిస్తున్నారు. దీని కోసం ఐక్యరాజ్య సమితిలో తీర్మానాన్ని పాస్ చేశారు. ఆ తీర్మానానికి ఇండి యా అనుకూలంగా ఓటు వేసింది. వివిధ ఖండాలకు చెందిన భూభాగాన్ని మరింత కచ్చితత్వంగా చూపేందుకు కొత్త ప్రపంచ పటాన్ని రూపొందిస్తున్నారు. యూఎన్ జనరల్ అసెంబ్లీలో శుక్రవారం 193 సభ్య దేశాలు ఆ తీర్మానాన్ని ఆమోదించాయి. కరెక్ట్ ద మ్యాప్ అనే తీర్మానాన్ని యూఎన్‌లో ఆమోదించారు. భూగోళంలో ఉన్న ప్రాంతాలను సమంగా చూపించాలన్న ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేపట్టారు. ముఖ్యంగా ఆఫ్రికాను దృష్టిలో పెట్టుకుని కొత్త వరల్డ్ మ్యాప్‌ను రూపొందించారు. టోగో దేశం ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఆ తీర్మానానికి అనుకూలంగా 164 దేశాలు ఓటు వేశాయి. ఈస్టోనియా, జార్జియా, లిథువేనియా, మాల్డోవా, సెర్బియా, ఉక్రెయిన్ దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. కేవలం ఒక్క అమెరికా




మాత్రమే ఆ తీర్మానాన్ని వ్యతిరేకించింది. 16వ శతాబ్దంలో రూపొందించిన మెర్కేటర్ ప్రొజెక్షన్ ద్వారానే ఇంకా ప్రపంచ వ్యాప్తంగా నావిగేషన్ ప్రక్రియ సాగుతోంది. విద్యా సంస్థలు, మీడియా, డిజిటల్, అఫీషియల్ వ్యవహారాల్లోనూ మెర్కేటర్ మ్యాప్‌ను ఫాలోఅయ్యేవారు. భూమధ్య రేఖకు దూరంగా ఉన్న ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో ఆ మ్యాప్‌లో తేడాలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే తాజా మ్యాప్‌తో ఆఫ్రికా, దక్షిణ అమెరికా,

# పరీక్ష సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించిన విద్యార్థి

**న్యూ ఢిల్లీ :**దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఒకటైన ఐఐటీ బాంబేలో విషాదం జరిగింది. శుక్రవారం పవయి క్యాంపస్?లో ఓ ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపింది. పరీక్ష సమయంలో మొబైల్ ఫోన్ వినియో గించిన విషయం వెలుగులోకి వచ్చిన కొన్ని గంటలకే ఈ ఘటన జరిగింది. విద్యార్థి మృతిపై వందలాది మంది సహచరులు క్యాంపస్‌లో నిరసనకు దిగారు. సంస్థ యాజమాన్యం జవాబుదారీతనం, పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.ఐఐటీ బాంబే తెలిపిన వివరాలు ప్రకారం, ఎనర్జీ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సాహిల్ వాకోడే శుక్రవారం ఓ పరీక్షకు హాజరయ్యాడు. పరీక్ష సమయంలో అతడి వద్ద మొబైల్ ఫోన్ ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపింది. పరీక్ష ప్రశ్నపత్రాన్ని చాట్‌జీపీటీకి అప్‌లోడ్ చేసి సమాధానాలు పొందేందుకు ప్రయత్నించినట్లు పేర్కొంది. అయితే ఈ వ్యవహారంపై విద్యార్థిపై వెంటనే ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదని సంస్థ స్పష్టం చేసింది. బదులుగా సంబంధిత అధ్యాపకుడు,




విభాగాధిపతి విద్యార్థితో మాట్లాడారని తెలిపింది. అతడికి కౌన్సెలింగ్ ఇచ్చి, ఈ ఘటన కారణంగా అతడి విద్యా భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం ఉండదని భరోసా ఇచ్చినట్లు వెల్లడించింది.హాస్టల్ గదిలో మృతిఅనంతరం విద్యార్థి తన హాస్టల్ గదికి వెళ్లాడు. అదే రోజు సాయంత్రం గదిలో అతడు మృతి చెందినట్లు గుర్తించారు. ఘటనపై సంబంధిత అధికారులు దర్యాప్తు చేస్తున్నారని ఐఐటీ బాంబే తెలిపింది. విద్యార్థి మృతిపై సంస్థ తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసింది. అతడి స్నేహితులు, సహ చర విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర ప్రభావిత వ్యక్తులకు అవసరమైన సహాయాన్ని అందిస్తున్నట్లు వెల్లడించింది. మృతికి దారితీసిన పరిస్థితులపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టినట్లు పేర్కొంది. గత ఏడు నెలల్లో ఐఐటి బాంబే క్యాంపస్‌లో నమోదైన మూడో కేసు ఇది. ఫిబ్రవరిలో ఒకరు, జులైలో మరో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డారు. క్యాంపస్‌లో నిరసనలువిద్యార్థి మృతి వార్తతో ఐఐటీ బాంబే క్యాంపస్‌లో ఆందోళన నెలకొంది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఒకచోట చేరి నిరసన చేపట్టారు. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో క్యాంపస్‌లో పోలీసులు మోహరించారు. విద్యార్థులు, సంస్థ యాజమాన్యం మధ్య చర్చలు జరిగాయి. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు చర్యలు చేపట్టినట్లు డీసీపీ దత్తాత్రేయ్ నలావడే తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.'జవాబుదారీతనం కావాలి'విద్యార్థుల నిరసనకు ప్రధాన కారణం క్యాంపస్‌లో వరుసగా చోటుచేసుకుంటున్న విషాద ఘటనలేనని ప్రణయ్ అనే విద్యార్థి తెలిపాడు. తమ సహచరుడి మృతికి సంబంధించి యాజమాన్యం నుంచి స్పష్టమైన సమాధానాలు కోరుతున్నామని అన్నాడు. అధ్యాపకులు విద్యార్థులతో వ్యవహరించే తీరుపైనా పరిశీలన అవసరమని విద్యార్థులు కోరారు. డీన్, డైరెక్టర్, యాజమాన్యం ఈ అంశంపై నివేదిక ఇవ్వాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకునే చర్యలను స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ఆత్మహత్య పరిష్కారం కాదు ఆత్మహత్య ఆలోచనలు వేధిస్తున్నా, తీవ్ర ఒత్తిడిలో ఉన్నా, మీ సమస్యను ఎవరితోనైనా పంచుకోవాలని అనుకుంటున్నా, లేదా మీకు తెలిసిన ఎవరైనా తీవ్ర భావోద్వేగ ఇబ్బందుల్లో ఉన్న సహకరించేందుకు హెల్ప్?లైన్ సెంటర్లు సిద్ధంగా ఉన్నాంటుంది) లేదా టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ హెల్ప్‌లైన్ – 9152987821కి సంప్రదించవచ్చు. వీరు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు అందుబాటులో ఉంటారు. వారిని సంప్రదించి మీ సమస్యలను వివరించవచ్చు. తద్వారా తగిన పరిష్కార మార్గాలను పొందవచ్చు.

Printed, Published & Owned by Rachakonda Printers & Publication's at P. Mahesh Goud Office address :-Dwaraka nagarRoad no:6 Plot : 101500079 RR dist, Hyderabad TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H. No:- 5-2-396 Venkateshwara colony Saheb nagar Rangareddy 500070 TELANGANA STATE. EDITOR : P. Mahesh Goud 9908 502 602 , PRGI NO:- TGTEL/26/A6429. EMAIL: youvavelugu@gmail.com https://epaper.yuvavelugu.com